




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబర్ 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## 17వ మినీ హ్యాండ్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ గోడపత్రికను ఆవిష్కరించిన సిఎం



హైదరాబాద్: తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 29 వరకు నిజాం కళాశాలలో జరిగే 17వ హెచ్‌ఎఫ్‌ఐ మినీ హ్యాండ్బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, రాష్ట్రంలోని యువత క్రీడల వైపు మరింత ఆసక్తితో ముందడుగు వేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. పోటీలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ రమేష్, రిఫరీస్ బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సోలిపురం వెంకట్రాంరెడ్డి, ఎంఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్

రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్

జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్: రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమీషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన మూడు వేల కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చు అవుతున్నాయి, రీ యింబర్స్ మెంట్ కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు.. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి

(మిగతా 2వ పేజీలో)



## ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

హైదరాబాద్: హెల్త్ ఆర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌డబ్ల్యుఈ సెర్చ్ అండ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ - 2025 సోమవారం ముగిసింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మిట్‌లో 13 దేశాల నుండి 2,800 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. 62 మంది ప్రముఖులు, 42 అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆరోగ్యరంగంలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాలు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్, ఇన్నోవేషన్ పై చర్చలు జరిపారు. ఈ సమ్మిట్‌ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యరంగం, లైఫ్ సైన్సెస్ విప్లవాత్మక మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో ఇలాంటి వేదిక

(మిగతా 2వ పేజీలో)

# ఫీజు చర్చలు సఫలం

ఫీజు బకాయిల్లో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేస్తామన్న ప్రభుత్వం

మిగతా బకాయిలు భవిష్యత్తులో ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

అంగీకరించిన కాలేజీల యాజమాన్యాలు.. సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటన

గత ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదన్న సర్కారు.. హేతుబద్ధీకరణకు కమిటీ



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఎట్టకేలకు ఫల ప్రదమయ్యాయి. ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన మొత్తంలో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన బకాయిలను భవిష్యత్తులో చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాగా సమ్మె విరమిస్తున్నట్టు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేటు కాలేజీలు దాదాపు ఏడాదిగా ఆందోళన చేస్తున్నాయి. గత ఏడాది పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించాయి. అయితే అప్పట్లో అధికారులు నచ్చజెప్పారు. కానీ బకాయిలు విడుదల కాకపోవడంతో తాజాగా సోమవారం నుంచి అన్ని కాలేజీలను బంద్ చేస్తున్నట్టు యాజమాన్యాలు నోటీసు ఇచ్చాయి. దీంతో ప్రభుత్వం వారిని చర్చలకు ఆహ్వానించింది. ఆదివారం మొదలైన చర్చలు సోమవారం రాత్రి వరకు కొనసాగాయి. తర్జనభర్జనలు, వాదోపవాదాల తర్వాత ఎట్టకేలకు చర్చలు

(మిగతా 2వ పేజీలో)



## బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసిన కెటిఆర్



## ఫీ రీయింబర్స్‌లో కాంగ్రెసోళ్లకు 20 శాతం కమీషన్లు ::: కవిత

## కారు బోల్తా.. ఇన్ఫోసిస్ ఉద్యోగి మృతి



హైదరాబాద్: పెద్ద అంబర్‌పేట్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై కారు? బోల్తాపడింది. ఈ ఘటనలో ఇన్ఫోసిస్ ఉద్యోగి మృతిచెందింది. మృతురాలిని సౌమ్యరెడ్డిగా గుర్తించారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులు సరళ మైసమ్మ టెంపుల్ వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. బొంగుళూరు గేట్ నుంచి పోచారం వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం

నేటి అర్ధరాత్రి నుంచి సేవలు బంద్ చేస్తామన్న ఆస్పత్రులు

బకాయిల్లోరూ.100 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

బంద్ కొనసాగింపుపై యాజమాన్యాల్లో భిన్నాభిప్రాయాలు

సేవలు నిలిపివేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడి ప్రకటన

హైదరాబాద్: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం నెలకొంది. బకాయిలు చెల్లించని కారణంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలను నిలిపివేస్తున్నట్టు ఆరోగ్యశ్రీ

(మిగతా 2వ పేజీలో)

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం



పూర్ణియా: దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ , కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ఈ రోజు సీమాంచల్, ఈస్టర్న్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం,



## భారీ టారిఫ్‌ల వేళ ఢిల్లీకి అమెరికా ప్రతినిధి...

మంగళవారం నుంచి వాణిజ్య చర్చలు

చర్చల కోసం ఢిల్లీకి చేరుకోనున్న అమెరికా ప్రతినిధి బ్రెండన్ లించ్

భారీ టారిఫ్‌ల నేపథ్యంలో కీలక భేటీ

వ్యవసాయ, డెయిరీ రంగాలపై అమెరికా డిమాండ్లకు భారత్ అభ్యంతరం

టారిఫ్‌ల మధ్యనే... స్నేహబంధంపై

# రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్ మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్,చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిర్వాకంతో ఊర్లలో అత్తా, కోడళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలైనయన్నారు. హైదరాబాద్‌లో పట్టపగలే దోపిడీలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలి కాని ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్, గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. తెలంగాణ దివాలా తీసింది, ఎయిడ్స్ పేషెంట్, క్యాన్సర్ పేషెంట్ అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్రం పరువు తీస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉన్న మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకున్న కేటీఆర్, తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. జీవో నెంబర్ 58, 59 కింద లక్ష మందికి కేసీఆర్ పట్టాలిచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల మంది ఇళ్లను కూలగొట్టిందని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గోస పెడుతున్నందుకు, హైదరాబాద్‌ను ఆగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి జూబ్లిహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ లో ఘన విజయం సాధించి మాగంటి గోపినాథ్ కు నివాళి అర్పించాలని కోరారు.

# ఫీజు చర్చలు సఫలం

ఫలప్రదంగా ముగిశాయి. అనంతరం మంత్రులు, యాజమాన్య సంఘాల ప్రతినిధులతో కలిసి భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడారు.

**ఇది మాకెంతో ప్రాధాన్యతాంశం: డిప్యూటీ సీఎం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత కలిగిన అంశమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. పేద వర్గాల విద్యకు చేయూతనిచ్చే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, దీన్ని తాము కొనసాగిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. వారు వారసత్వంగా ఇచ్చిన బకాయిలు తమకు భారంగా మారాయన్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలేజీల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపామని, చర్చలు సానుకూలంగా ముగిసాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించి సమ్మె విరమించిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల యాజమాన్యాలతో సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీన్ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని వేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించామని, త్వరలోనే ఆదేశాలు వెలువడతాయని వెల్లడించారు. హేతుబద్ధీకరణలో యాజమాన్యాలు, మేధావుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.



**డిగ్రీ, పీజీ కాలేజీల అసంతృప్తి!**

చర్చలపై ఇంజనీరింగ్ కాలేజీలు సంతృప్తి వ్యక్తం చేస్తే పీజీ, డిగ్రీ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు మాత్రం అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. మీడియా సమావేశానికి కూడా వారు దూరంగా ఉన్నారు. తమ బకాయిల విషయంలో ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేదని, కాలేజీలు నడపాలా? సమ్మెకు వెళ్లాలా? అనే దానిపై మంగళవారం నిర్ణయం తీసుకుంటామని ఆయా కాలేజీల ప్రతినిధులు తెలిపారు. చర్చల్లో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారీ టారిఫ్‌ల వేళ ఢిల్లీకి అమెరికా ప్రతినిధి

**మంగళవారం నుంచి వాణిజ్య చర్చలు**

**చర్చల కోసం ఢిల్లీకి చేరుకోనున్న అమెరికా ప్రతినిధి బ్రెండన్ లించ్**

**భారీ టారిఫ్‌ల నేపథ్యంలో కీలక భేటీ**

**వ్యవసాయ, డెయిరీ రంగాలపై అమెరికా డిమాండ్లకు భారత్ అభ్యంతరం**

**టారిఫ్‌ల మధ్యనే... స్నేహబంధంపై ట్రంప్, మోదీ సానుకూల వ్యాఖ్యలు**



ఒకవైపు భారీ టారిఫ్‌లతో అమెరికా ఒత్తిడి పెంచుతుండగా, మరోవైపు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు కీలక చర్చలు జరగనున్నాయి. భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చల కోసం అమెరికా ముఖ్య ప్రతినిధి సోమవారం రాత్రి భారత్‌కు చేరుకోనున్నారు. చర్చలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో అమెరికా తరఫున దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల సహాయ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ పాల్గొననుండగా, భారత్ తరఫున వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ప్రాతినిధ్యం వహించనున్నారు. తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై గత కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ, కొన్ని అంశాల్లో పురోగతి సాధించాల్సి ఉంది. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాలను విదేశీ పోటీకి అందుబాటులో ఉంచాలన్న అమెరికా డిమాండ్‌పై భారత అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అత్యధిక జనాభాకు జీవనాధారమైన ఈ రంగాలు సున్నితమైనవని వారు స్పష్టం చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న 'రెసిప్రోకల్ టారిఫ్' విధానం ఈ చర్చలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తొలుత భారత ఉత్పత్తులపై 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్, రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు కొనసాగించడాన్ని కారణంగా చూపుతూ వాటిని 50 శాతానికి పెంచారు. ఈ కొత్త టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ వాణిజ్య ఉద్రిక్తతల మధ్య కూడా ఇరు దేశాల అధినేతలు సానుకూల దృక్పథంతో మాట్లాడటం గమనార్హం. తమ సంబంధాలపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. "అధ్యక్షుడు ట్రంప్ అభిప్రాయాలను నేను పూర్తిగా గౌరవిస్తున్నాను. భారత్-అమెరికా మధ్య సానుకూలమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ కూడా భారత్-యూఎస్ బంధాన్ని "చాలా ప్రత్యేకమైనది" అని అభివర్ణించారని, తాము ఎప్పటికీ మిత్రులుగా ఉంటామని, "ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు" అని పేర్కొన్నారు.

# నేపాల్... అంతా స్వయం కృతాపరాధమే

నేపాల్.. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. రాచరికం నుంచి ప్రజాస్వామ్యంగా పరిణామం చెందినా ఇప్పటికీ అక్కడ సుస్థిర ప్రభుత్వం లేదు. కేవలం 3.5 కోట్ల జనాభాకు సుస్థిర పాలన అందించడంలో అక్కడి నేతలు విఫలమవుతున్నారు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకుంటున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇక వీరి పిల్లలు వేసే వేషాలు మామూలుగా ఉండడం లేదు. తమ తల్లిదండ్రుల సంపాదించిన సొమ్ముతో విదేశాల్లో విలాసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా చెలరేగిన ఆందోళనలు ఆ దేశ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) నేతృత్వంలో మొదలైన ఈ పోరాటం, అవినీతి, ఆర్థిక అసమానతలపై దృష్టి సారించడంతో ప్రభుత్వాన్ని కూల్చివేసింది. సోషల్ మీడియా నిషేధం ఈ తిరుగుబాటుకు ఊపందుకునేలా చేసింది, ఫలితంగా ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఈ సంఘటనలు యువత ఆగ్రహాన్ని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, సామాజిక మార్పు అవసరాన్ని సూచిస్తున్నాయి.నేపాల్‌లో యువత నిరుద్యోగం ఒక ప్రధాన సమస్యగా మారింది. 15%-%24 సంవత్సరాల దాటిన యువతలో 20.8% మంది నిరుద్యోగులుగా ఉన్నారు, ఇది వారిని విదేశాలకు వలసలు వెళ్లేలా చేస్తోంది. దేశంలో చేరుకున్న వార్షిక ఆదాయం సగటున 1,400 డాలర్లు మాత్రమే, 20% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాజకీయ నేతల కుటుంబాలు విలాసవంతమైన జీవితాలు గడపడం యువతలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదికల ప్రకారం, నేపాల్ ఆసియాలో అవినీతి ఎక్కువగా ఉన్న దేశాల్లో ఒకటి. ఈ అసమానతలు యువతను రోధాలకు దూరం చేసి, పొలిటికల్ 'నెపో కిడ్స్' (నెపోటిజం పిల్లలు)పై దృష్టి పెట్టేలా మార్చాయి.గత వారాల్లో, సోషల్ మీడియాలో 'నెపో కిడ్స్' ట్రెండ్ వైరల్ అయింది. ఇది రాజకీయ నేతల పిల్లల విలాస జీవనశైలిని టార్గెట్ చేసింది. మాజీ మంత్రి కుమార్తె శ్రింఖల ఖటీవాడ, మాజీ ప్రధాని కోడలు శివానా శ్రేష్ఠ, ప్రచండ మనవరాలు స్మితా దహాల్ వంటి వారి ఖరీదైన దుస్తులు, విదేశీ పర్యాటనలు, లగ్జరీ వస్తువులు ఎక్స్‌పోజ్ అయ్యాయి. #NepoBabiesNepal హ్యాష్‌ట్యాగ్ మిలియన్ల వ్యూస్ సాధించింది, ఇది యువత ఆగ్రహాన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చింది. ఈ క్యాంపెయిన్ టిక్‌టాక్, ఇన్‌స్టాగామ్, ఎక్స్ వంటి సైట్లలో వ్యాపించి, సామాన్య ప్రజల బాధలతో పోల్చి సెటైర్‌లు, వీడియోలు సృష్టించింది. దీని పరిణామంగా, కొందరు తమ అకౌంట్లు మూసివేశారు, మరికొందరు ఆన్‌లైన్ యాక్టివిటీ ఆపేశారు.మీడియా నిషేధం (26 ప్లాట్‌ఫారమ్‌లపై) ఈ ట్రెండ్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యగా కనిపించింది. కానీ ఇది యువతను రోధాలకు దారి తీసింది. సెప్టెంబర్ 8న కాఠ్మండూలో మొదలైన నిరసనలు పార్లమెంట్ భవనంపై దాడులు, మంత్రుల ఇళ్లపై దాడులుగా మారాయి. పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బులెట్లు, లైవ్ ఫైరింగ్ ఉపయోగించడంతో 19%-%31 మంది మరణించారు, వేలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించి, కర్ఫ్యూ విధించింది, ఇది హింసను మరింత పెంచింది. ఈ ఘటనలు యువత ఆందోళనలను అవినీతి వ్యతిరేక పోరాటంగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ దమనపరమైన విధానాలపై తిరుగుబాటుగా మార్చాయి.హింసాత్మక ఆందోళనలు ప్రధాని కేపీ శర్మ ఓలీని రాజీనామా చేయించాయి. ఇది దశాబ్దాల్లో అరుదైన మార్పును తీసుకొచ్చింది. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్యవర్తిత్వం చేస్తూ, యువత నేతలతో చర్చలు జరుపుతున్నారు. సైన్యం పహారా విధించి, రాజ్యాంగపరమైన పరిష్కారాలు కోరుతోంది. యువత డిమాండ్లు: అవినీతి విచారణలు, రాజ్యాంగ మార్పులు, మరణించినవారి కుటుంబాలకు సహాయం, ఆస్తులపై దర్యాప్తు. మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కార్కి ఇంటరిమ్ పీఎంగా ఎంపిక అయినట్లు ట్రెండింగ్, ఇది యువత ఆశలకు కొత్త ఆకారాన్ని ఇస్తోంది.



## ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

అత్యంత సమయోచితమైందన్నారు. గ్లోబల్ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన హెల్త్ ఆర్క్ బృందం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ భారత శాశ్వత ప్రతినిధి, ప్రస్తుత కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఔషధరంగం, లైఫ్‌సైన్సెస్ రంగాల అగ్రనేతలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఆయన ప్రస్తుత జియోపాలిటికల్ క్లిష్ట పరిస్థితులు, వాటి వ్యాపార ప్రభావం పై ప్రసంగిస్తూ మారుతున్న ప్రపంచ సమీకరణలు రంగంపై చూపుతున్న అవకాశాలు, సవాళ్లను విశ్లేషించారు. స్విట్జర్లాండ్ మాజీ అసెంబ్లీ సభ్యులు ఆదిత్య ఎల్లిపెద్ది గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్‌లో భారత జీసీసీల పాత్ర పై ప్రసంగించారు. భారత గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సమ్మిట్‌లో ముఖ్యమైన జీసీసీల్లో లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల చర్చల్లో అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ ప్యానెల్‌లో మోహిన్ హింగ్రా, నిలయ్ శాస్త్రి, మహేష్ నటరాజన్ తదితరులు ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వల్ల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఎలా మారుతున్నాయో వివరించారు. ఇవి కేవలం ఆపరేషనల్ సామర్థ్యాలకే కాకుండా ఆర్అండ్‌డి క్లినికల్ ట్రయల్స్, పేషెంట్ అవుట్‌కమ్స్‌లో ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళుతున్నాయని, హెడ్ కౌంట్ ఆధారిత మోడల్స్ నుండి నాలెడ్జ్-డ్రివన్, ఇంపాక్ట్-డ్రివన్ గ్రోత్ వైపు మార్పు స్పష్టమవుతోందని ప్యానెల్ అభిప్రాయపడ్డారు. హెల్త్ ఆర్క్ సిఈఓ డాక్టర్ పురవ్ గాంధీ, హెల్త్ ఆర్క్ కో ఫౌండర్ సుదీప్ కృష్ణ నాయకత్వంలో జానక్ జోషి, జూలీ క్రోమెన్‌హోక్ సహాధ్యక్షులుగా 25 ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. వీటిలో ఆర్‌డబ్లుఈ వినియోగం, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్, ఏఐ ఆధారిత క్లినికల్ రీసెర్చ్, డీసెంట్రలైజ్డ్ ట్రయల్స్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమ్మిట్‌లో నిపుణులు ఏఐ, ఆర్‌డబ్లుఈ వల్ల క్లినికల్ ట్రయల్స్ వేగవంతమవుతున్నాయని, డేటా నాణ్యత మెరుగుపడుతోందని, పేషెంట్ రిక్రూట్‌మెంట్ సమర్థవంతంగా జరుగుతోందని చెప్పారు. అలాగే డేటా బయాస్, ఇంటరాపరబిలిటీ, రెగ్యులేటరీ కంప్లయెన్స్ వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. మూడు రోజుల చర్చల అనంతరం భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని స్పష్టమైంది. టెక్నాలజీ, డేటా, మల్టీడిసిప్లినరీ సహకారం ద్వారానే పేషెంట్-సెంట్రిక్ కేర్ సాధ్యమని ఈ సమ్మిట్ మరోసారి నిరూపించింది.

## బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసిన కెటిఆర్

హైదరాబాద్: ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని%ా% దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.


## ఫీ రీయింబర్స్‌మెంట్‌లో కాంగ్రెసోళ్లకు 20 శాతం కమీషన్లు: కవిత

హైదరాబాద్: ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని%ా% దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం

నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వెలువడిన తర్వాత సోమ వారం ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు పునరాలోచనలో పడినట్లు తెలిసింది. కొన్ని యాజమాన్యాలు బంద్ కొనసాగించాలని భావిస్తుండగా, ప్రభుత్వంతో గొడవ ఎందుకు అనే ధోరణిలో మరికొన్ని యాజమాన్యాలు ఉన్నట్లు సమాచారం. అయితే అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ మాత్రం మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలు నిలిపివేస్తామని తెలిపారు. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించని ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1 నుంచి సేవలు నిలిపివేస్తున్నట్టు గత నెల 25న నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ప్రభుత్వం పిలిపించి మాట్లాడడంతో పాటు బకాయిలు చెల్లిస్తామంటూ హామీ ఇవ్వడంతో సేవల నిలిపివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. అయితే నెల మొదటి వారంలో ప్రభుత్వానికి సంబంధించిన ఇతర చెల్లింపుల నేపథ్యంలో ఆరోగ్యశ్రీ బకాయిల విడుదల కుదర్లేదు. దీంతో హాస్పిటల్స్ అసోసియేషన్ తాజాగా మరోసారి అల్టిమేటం ఇచ్చింది. అయితే ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఏం చేయాలనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్టు సమాచారం. రూ.1,400 కోట్ల బకాయిలు ఉంటే రూ.100 కోట్లు ఇస్తే ఎలా అని డాక్టర్ రాకేష్ ప్రశ్నించారు.

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం




ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి' అని మోదీ విరుచుకుపడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్‌టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్‌టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# ఆరోగ్య తెలంగాణే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం: కె ఎల్ ఆర్

**- కాంగ్రెస్ హయాంలో వేలాది కుటుంబాలకు చెక్కులు**

**-సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుకు కిచ్చెన్న ధన్యవాదాలు**

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15 :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే... అందని వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్ గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు కిచ్చెన్నగారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు ఆరు గ్యారెంటీలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.త్వరలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు,



కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేసిన మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లోని సోమవారం పాపిరెడ్డి కాలనీ అండర్పాస్ రైల్వే బ్రిడ్జ్, గోపీనగర్ మరియు నెహ్రూ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రజావాణి కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి హేమంత్ భోర్కడే కి మరియు డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి కి వినతి పత్రం అందజేశారు.అండర్పాస్ బ్రిడ్జి ప్రధాన రహదారి ఈ రోడ్డుపై రోజుకు 40 నుండి 50 వేయిల మందికి పైగా ప్రయాణిస్తుంటారు మరియు మధ్యతరగతి ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. లింగంపల్లి బ్రిడ్జ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుంది,వర్షాకాలంలో నీటి నిల్వలు మరింత తీవ్రమవుతాయి.పాఠశాలకు వెళ్లే పిల్లలు మరియు ఆఫీసు కు వెళ్లే ఉద్యోగులకు అసావకార్యం కలుగుతుంది. గోపి నగర్ మరియు నెహ్రూ నగర్ ప్రజా సమస్య: తాగునీటి సరఫరా: సమయం సరిపోవడం లేదు , స్పీడ్,తగ్గుతుంది. పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయి, నీరు రోడ్లపై ప్రవహిస్తుంది, స్తంభాలపై దీపాలు లేవు, వైర్లు తెగిపోయే స్థితిలో ఉన్నాయి,మురికినీటి నిల్వలను తక్షణం తొలగించాలి,డ్రైనేజీ పైపులు పూర్తిగా మార్చాలినిత్యం నియమిత సమయంలో నీటి సరఫరా నిర్ధారించాలివిద్యుత్ సౌకర్యాలు పునరుద్ధరించాలి.అని రవి యాదవ్ పేర్కొన్నారు. రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం ప్రభుత్వం



యొక్క మొదటి బాధ్యత. ఈ సమస్యలు తక్షణం పరిష్కరించేలా మేము నిరంతరం పోరాటం చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, సుమన్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, పవన్, స్వామి, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, శంకర్, మున్నా, దివ్య, నిరూప పాల్గొన్నారు.

# ఎల్లంకి శ్రీనివాస్10వ వర్ధంతి స్థూపం వద్ద పూలమాలలు వేసిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు బచ్చన గౌని గాలయ్య

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15( వార్త మిర్రర్) నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో సీపీఐ మండల నాయకుడు మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ 10 వ వర్ధంతి ని ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి సభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ శ్రీనివాస్ నిస్వార్ధ గల కమ్యూనిస్టు నాయకుడు అని మాట్లాడారు.సాధారణ కుటుంబంలో పుట్టినా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువత కు ఆదర్శమని సమాజానికి వెలుగు పంచేదిశగా శ్రీనివాస్ ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. ఈ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గుండు కిష్టయ్య, కురుమిద్ద లింగయ్య లతో కలిసి భూ పోరాటాలు నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు చొరవతో అల్లందేవి చెరువు గ్రామంలో ఇంటి నిర్మాణాలు చేయించారని గుర్తు చేశారు.ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,సురవి నరసింహ, గుండు నరసింహ, పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య,



ఎర్రోళ్ల లింగస్వామి, బద్దుల పెంటయ్య, ఈద మల్లయ్య, గడ్డం యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

మిర్యాలగూడ సెప్టెంబర్ 15:- (వార్త మిర్రర్) చేయుత పెన్షన్లన్నీ పెంచుతామని ఎన్నికలలో హామీ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున పెన్షన్ దారులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, దైద సత్యం మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ పెన్షన్లు తీసుకుంటున్న పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి 20 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్కమాట కూడా మాట్లాడకుండా 60 లక్షల మంది పెన్షన్ దారులు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు. మోసం చేసిన సిఎం వెంటనే రాజీనామా చేయాలని సిఎం పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదన్నారు. ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల సిఎంగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని గుర్తు చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా వికలాంగులు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో తహసీల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోరాటం ఇంతటితో ఆగదని సిఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ లతో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20న గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఓటు వేయరని




హెచ్చరించారు. ఇప్పటికైన సిఎం మొండి వైఖరి విడిచిపెట్టి 60 లక్షల మంది చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని, కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ ని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్ అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ ,దైద వెంకట్, దైద శరత్, చేయూత పింఛన్దారులు వికలాంగుల సంఘాల నాయకులు మదన్ నాయక్, దర్శనం సైదులు, వల్లపు దాసు శీను, శ్రీనివాస్, వీరపురం నరసింహ, షేక్ అఫ్సర్, బంటు యాదమ్మ, బంటు జానకమ్మ, దేవయ్య, భద్రరెడ్డి ,వజ్రగిరి విజయ్, సుధాకర్, రాజు, సైదులు, ధనకొండ వెంకన్న, దార వెంకన్న, బంటు లక్ష్మమ్మ ,ఎండి.కలీం బాబా ,ఎండి.హలీమా బేగం ,ఎస్కే.అమీనా బేగం, ఓర్సు లక్ష్మమ్మ పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ , పడాయి శిక్షణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 15:-( వార్త మిర్రర్) దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు పోషణకు సంబంధించి అదే విధంగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కు పిడబ్లుడి గుర్తించడం మొదలైన విషయాలపై టీచర్లకి మూడు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ ఆవరణలో ని రైతు వేదికలో సోమవారం ప్రారంభించారు. శిక్షణ ద్వారా పౌష్టికాహారం ఇస్తూ విద్యా నందించడం జరుగుతుందని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.చంద్రకళ తెలిపారు. ఈ నెల 16 నుండి ప్రారంభమయ్యే పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్ వైజర్లు రజిని, నాగమణి, లక్ష్మి, వేములపల్లి, దామరచర్ల, త్రిపురారం, అడవిదేవులపల్లి, మాడ్గులపల్లి మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## పొట్లచెరువు రుద్రాంష్ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15 ( వార్త మిర్రర్): నారాయణపూర%శీ% మండల కేంద్రానికి చెందిన బాలయ్య- అండాలు కుమారుడు పొట్లచెరువు-గిరిబాబు- జ్ఞానేశ్వర్ దంపతుల కుమారుడు రుద్రాంష్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని రుద్రాంష్ ని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాచకొండ రమేష్ బాబు, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్, ఉప్పల ఆంజనేయులు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, లింగంపల్లి జంగయ్య, కొలుకులపల్లి యాదగిరి, ఉప్పల నరేష్ పాల్గొన్నారు.




## విద్యా సంస్థ ల కు మా వంతు కృషి చేస్తాం...

### బోయిని మహేష్ యాదవ్.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హఫీజ్ పేట్ ప్రభుత్వ పాఠశాలని సోమవారం నాడు బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎప్పటినుంచో వివాదాస్పదంగా ఉన్నటువంటి పాఠశాల ప్రహరీ గోడ గురించి చర్చించడం జరిగింది దీనికి సంబంధించిన వ్యక్తులతో చర్చలు జరపడం జరిగిందన్నారు. వారు దీనికి సానుకూలంగా స్పందించినారు అతి త్వరలో పాఠశాల యొక్క ఇబ్బందులు తొలిగిపోయి ఈ స్కూల్ ని కూడా మదినగూడ ప్రభుత్వ పాఠశాల లాగా స్థానికంగా ఉన్నటువంటి సాఫ్ట్వేర్ కంపెనీల మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో అద్భుతంగా తీర్చిదిద్దాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ , యువ నాయకులు ధాత్రి గౌడ్ , పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి


వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15 :

మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం సమర్పించారు. అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లను ఏర్పాటు చేయడం తగదని, వాటిని అంగన్వాడీ టీచర్లకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ 18 వేతనం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యలు న్యాయమైనవే. మీ తరఫున రాబోయే అసెంబ్లీలో గళం విప్పుతాను. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మీ పక్షాన పోరాటం కొనసాగిస్తాను అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## ట్రిపుల్ ఆర్.అలైన్ మార్చాలని రైతుల రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 15( వార్త మిర్రర్)మండలంలోని దేవి రెడ్డి బంగ్లా ప్రధాన రహదారిపై త్రిపుల్ అలైన్ మార్చాలని రైతులు భూ నిర్వాసితులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు తరతరాలుగా సేద్యం చేసుకుంటున్న సాగు భూమిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రిపుల్ ఆర్ పేరుతో రైతుల భూములను కాజేయాలని చూస్తున్నారని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు కోట్లు కలుపుతున్న భూములకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం తో ఎక్కడ భూములు కొనె పరిస్థితులు లేదన్నారు. ఎక్కడికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యతరగతి భూములను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల మాజీ కార్యదర్శి దొంతగోని పెద్దలు. గాజుల అంజయ్య. బి ఆర్ ఎస్ వర్ధన్ నాగార్జున రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15( వార్త మిర్రర్): నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, రాచకొండ గిరి, చిలువేరు వెంకులు పాల్గొన్నారు.



## వినాయకుడు లడ్డు కేటీఆర్ కి అందజేసిన ఊదరి రాకేష్ ఎండీ అమీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 15

చౌటుప్పల్ విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన వినాయకుడి మహా ప్రసాదం అయినటువంటి లడ్డును వేలంపాటలో లడ్డును ఊదరి రాకేష్, ఎండి అమీర్, 36 వేలకు కైవసం చేసుకున్నారు. అట్టి లడ్డును సోమవారం రోజున తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి లడ్డును అందజేసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.,



## పంతంగి గ్రామ కుమ్మరిసంఘం అధ్యక్షులుగా వట్టిపల్లి జంగయ్య ఎన్నిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 15

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా వట్టిపల్లి జంగయ్యను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని మండల కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో-కన్వీనర్ తాడూరి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు చిలువేరు నరేష్ , బొడ్డుపల్లి రాజుసమక్షంలో ఎన్నిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ... గ్రామ కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రధాన కార్యదర్శిగా వట్టిపల్లి భాస్కర్, గౌరవ అధ్యక్షులు రాధారపు ఇస్తరి, కొయగూర సుక్కయ్య, ఉపాధ్యక్షులు రాధారపు భగవంత్, పూసుకురి ధనుంజయ, కార్యదర్శి వట్టిపల్లి శ్రీనివాస్, సలహాదారులు వట్టి పల్లి వెంకటయ్య, రాధారపు లింగస్వామి, కోశాధికారి వట్టిపల్లి మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి సురేష్, సోమయ్య, మహేష్, పూసుకూరి విజయ్ తదితర గ్రామ కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో ఘనంగా గాజుల సందడి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15 మహిళల సౌభాగ్యం చిహ్నాలు గాజులని, చేతులకు గాజులు అందాన్ని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యాన్ని అందిస్తాయని మహిళలు భావిస్తున్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మహిళలు గాజుల సందడి ఘనంగా నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలు, బాలికలు చిన్నలు పెద్దలు అందరూ ఒక దగ్గర చేరి రంగురంగుల గాజులు వేసుకుని సంస్కృతి సాంప్రదాయాన్ని గుర్తు చేసుకున్నారు . స్నేహ సంబంధాలు చాటుతూ ఒకరికొకరు పసుపు కుంకుమలు పెట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆనందోత్సాహాలతో ఆటపాటలు ఆడి ఆనంద%శీ% వ్యక్తం చేశారు.




## హర్షగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన.. ఎమ్మెల్యే సబితా

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15 :మహేశ్వరం మండల పరిధిలోని హర్షగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని డీఈవో తో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయాలనీ సూచించారు.. ఈ ప్రభుత్వం అమ్మాఆదర్శ పాటలశాలల కమిటీలు వేశామని కమిటీల ద్వారా బడ్జెట్ ఇస్తున్నామని, ఆ నిధులతో టాయిలెట్స్ మౌలిక వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం, పాఠశాలల్లో మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని..ఈ ప్రభుత్వానికి పాఠశాలల్లో కనీస సౌకర్యాలైనటువంటి టాయిలెట్స్ అయినా బాగుచేసే చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పాఠశాలలు బాగుండేవని ఎమ్మెల్యే ముందు వాపోతున్న ఉపద్యాయని ఉపాధ్యాయురాలు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.పల్లె శేఖర్ రెడ్డి




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 15 తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా నేడు చౌటుప్పల్ పట్టణం కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని, వేలాది గ్రామాలు నిజాం కబంధహస్తాల నుండి విముక్తి చెందాయని, సాయుధ పోరాటంలో 4500 కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం నిబద్ధత త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని, రాచరికనికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని దీనిని మేధావులంతా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి,కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య,పాపగల శంకరయ్య,బెదరకోట యాదయ్య, కేతరాజు శేఖర్,యాదగిరి, రమేష్ , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15 : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహా ధర్నాను విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే - అధికార పార్టీ పెంచదు ప్రతిపక్షం అడగదు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ తాసిల్దార్ కి డిటి కి వేరువేరున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పెన్షన్లు పెంచాడని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీకునే పెన్షన్లు ఇస్తున్నాడని చంద్రబాబు నాయుడు ని అభినందించారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మస్కూరు సుధాకర్ జనార్ధన్వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్ ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్ రవి చంద్రశేఖర్ నవీన్ నరసింహ అంజి కుమార్ కల్పనా శీను దుర్గ జంగమ్మ మూర్తి ప్రవీణ్ సురేష్ కల్పన చంద్రకళ విజయ్ కుమార్ సురేందర్ శేఖర్ సంతోష్ శేఖర్ భాస్కరాచారి విజయ్ కుమార్ ప్రభాకర్ శేఖర్ సత్యనారాయణ గజేందర్ బాలమణి సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా

### పెన్షన్లు తక్షణమే పెంచాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి



వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి సెప్టెంబర్ 15 పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను, కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని మోసం చేశారని, మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం వికలాంగులు, చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని, ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా ఓట్లు వేయరని హెచ్చరించారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని, కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు... అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో స్థానిక అధికారి ని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు బర్రె శంకర్, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యకులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎమ్మార్పీఎస్ తాళ్లసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ మార్, విహెచ్పీఎస్ నాయకులు, వృద్ధులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న 17 న బీసీ రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు జయప్రదం చేయాలి

### -బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్

**వార్త మిర్రర్ చౌటుప్పల్, సెప్టెంబర్ 15**





బిసి రాజ్యాధికారం కోసం పట్టభద్రులు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17 న హోటల్ తాజ్ కృష్ణ, బంజారా హిల్స్ లో జరిగే బీసీ నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు చౌటుప్పల్ మున్సిపల్, మండల ప్రజలను, బిసి రాజకీయ పార్టీలోకి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ సోదర, సోదరీమణులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము. బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీ సమాజమా ఒకసారి ఆలోచించండి అవకాశాన్ని అర్థం చేసుకోండి ఈరోజు మన బతుకులు మనమే మార్చుకోవాలీ, బీసీ సంఘాలన్నీ ఏకం కావాలి బీసీ సామ్రాజ్యం వ్యాపించాలి బీసీ రాష్ట్రంగా మార్చుకోవాలి 90 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ రోజు ఎవరి చేతుల్లో ఉంది, మన బతుకులు మనమే మార్చుకోవాలి మన బడ్జెట్ను మనమే పంచుకోవాలి మన ఉద్యోగాలు మనమే వేసుకోవాలి ఎవరో వేసుకోవడం ఎక్కడిది మన చదువు మనమే మన పిల్లలకు మంచి చదువులు అందించాలి ఎవరో మనకు చెబితే ఎట్లా, బీసీ సమాజమా ఆలోచించండి ఓటు అనేది ఆయుధంతోని అగ్రకుల నాయకుల అహంకారపూరితమై నటువంటి అధికార రాజ్యాన్ని కూల్చాలంటే ఒక్క తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం. కాబట్టి ఆలోచించండి మల్లన్నతో అడుగులో అడుగేయండి మనమంతా ఏకమవుదాం, ఒకసారి మనం బలమేంటో చూపిద్దాం, తెలంగాణ రాష్ట్రం భౌగోళిక మైనటువంటి పరిస్థితులను మనమే మార్చుకుందాం ఉద్యమాల ముద్దుబిడ్డ తెలంగాణ బీసీ ప్రజల బతుకులు మార్చే ఆశాజ్యోతి, 24 గంటలు బీసీల కొరకు ఆలోచిస్తున్న తెలంగాణ త్యాగమూర్తి తీన్మార్ మల్లన్న స్థాపించే బీసీ రాజకీయ పార్టీ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.



## శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రులలో జరపబడే కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులైన నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు అధ్యక్షులు, బేతి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు, నేతుల మహేష్, పల్లికొండ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాచమనేని సంతోష్ రావు, కోశాధికారి కనికరపు రాజేష్,కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## హిందీ అందరూ నేర్చికోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15

జాతీయ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకొని మాట్లాడాలని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి సూచించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివస్ నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు పెట్టారు. హిందీ గీతాలు పాడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల మధు, కల్వకోట కార్తీక్, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.

